ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
18-07-2024
గురువారం
మల్కాజిగిరి
సంపుటి : 01 | సంచిక : 322 | పేజీలు : 8 | వెల : 4
JB జయభేరి




# అగష్టు 15 లోగా రుణమాఫీ పూర్తి

**హైదరాబాద్:**

అర్హులైన రైతులకు రేషన్కార్డు లేకున్నా 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. ఎంపీలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఐఏఎస్లు, ఇతర ఉన్నతాధికారులకు రుణమాఫీ వర్తించదని తెలిపారు. రూ.లక్షలోపు రుణాల మొత్తం రూ.6 వేల కోట్లకు పైగా జమ చేస్తామన్నారు. ఆగస్టు 15లోగా మిగతా రూ.లక్ష రుణమాఫీ చేస్తామని పేర్కొన్నారు. సచివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి హామీ ఇచ్చిన విధంగా ఆగస్టు 15నాటికి రుణమాఫీని పూర్తి చేస్తాం. ఇందుకు మొత్తం రూ.31 వేల కోట్లు జమ చేస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పాం. అందులో మొదటిసారి రూ.లక్ష చేస్తున్నాం. 18 తేదీన 11.50 లక్షల మంది రైతులకు రూ.లక్ష రుణమాఫీ అవుతుంది. రెండో దఫా ఆగస్టు 15 నాటికి మరో రూ.లక్ష బ్యాంకుల్లో జమ చేస్తాం. తెల్ల రేషన్కార్డులు లేని రైతుల వద్దకు వ్యవసాయశాఖ అధికారులు వెళ్లి పరిశీలిస్తారు. రాష్ట్రంలో మొత్తం 32 బ్యాంకులు రైతులకు రుణాలు ఇచ్చాయి. నకిలీ పట్టా పాసుపుస్తకాలు పెట్టి రుణాలు తీసుకున్నవారిని గుర్తించాం. రూ.లక్ష జీతం ఉన్నవాళ్లకు రుణమాఫీ కాదు. అలాంటి వారివి 17 వేల ఖాతాలున్నాయి అని మంత్రి తుమ్మల తెలిపారు.

# రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు

- సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్రాన్ని పాలించే దమ్ము లేదు
- దేవుళ్ళను కూడా సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారు
- నిబంధనలు పేరిట రైతుల నోట్లో ప్రభుత్వం మన్ను కొడుతుంది
- ప్రజల ఆలోచన పట్ల రేవంత్ రెడ్డికి స్పష్టమైన అవగాహన లేదు
- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



**హైదరాబాద్, జూలై 17:**

రైతు ఏడ్చిన రాజ్యంబాగుపడదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియాతో మాట్లాడుతూ ఒట్టులు వేసి.. దేవుళ్ళను కూడా సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని విమర్శలు గుప్పించారు. రుణమాఫీలో నిబంధనలు పేరిట రైతుల నోట్లో కాంగ్రెస్ ప్రభుత్వం మన్ను కొట్టిందన్నారు. పరిజ్ఞానం లేకుండా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు ఇచ్చిందన్నారు. రుణమాఫీ నియమనిబంధనలు రైతులకు ఉరి తాళ్ళుగా మారతాయన్నారు. రాజకీయ పార్టీలు, నేతలు ప్రజలను మోసం చేయాలని చూస్తారని గతంలో సీఎం రేవంత్ అన్నారని గుర్తుచేశారు. ప్రజల ఆలోచన పట్ల విరుచుకుపడ్డారు. రేవంత్ మరోసారి స్పష్టమైన మోసగించబడ్డామని అన్ని వర్గాల అవగాహన ఉందన్నారు. ప్రజలు అంటున్నారన్నారు. ఐదేళ్ళు తెలంగాణ ప్రజలు ఆకలినైనా అధికారం ఇచ్చారని... ఇష్టం వచ్చినట్లు చేయొచ్చని రేవంత్ భావిస్తున్నారన్నారు. గతంలో విమర్శలు చేసిన రేవంత్.. ఏడు నెలల నుంచి రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో చిత్తు కాగితంతో సమానమన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఇతర పార్టీల ఎమ్మెల్యేల మీద ఉన్నద్యాస.. భరిస్తారు కానీ.. అవమానాన్ని ప్రజా సమస్యలపై లేదన్నారు. భరించరన్నారు. మోసగాళ్ళను, సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్రాన్ని మాట ఇచ్చిన తప్పినవారిని పాలించే దమ్ము లేదని.. పేదల అంతిమంగా ప్రజలు బొంద ఇళ్ళు కూలగొట్టటమే పనిగా పెడతారని హెచ్చరించారు. అతి రేవంత్ రెడ్డి సర్కార్ పెట్టుకుందని తక్కువ కాలంలో ప్రజల ఎంపీ ఈటల రాజేందర్ నమ్మకాన్ని కోల్పోయిన సీఎం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.



# ఢిల్లీ హైకోర్టులో కేజ్రీవాల్ పిటిషన్

- తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం

**న్యూ ఢిల్లీ జూలై 17:**

;మద్యం పాలసీకి సంబంధించిన సీబీఐ కేసులో సీఎం ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్పై హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాదులు అభిషేక్ మను సింఘ్వీ, విక్రమ్ చౌదరి.. సీబీఐ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ డీపీ సింగ్ వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. రెగ్యులర్ బెయిల్ పిటిషన్పై ఈ నెల 29న హైకోర్టు విచారణ జరుపనున్నది. మద్యం పాలసీ కేసులో

...మిగతాది 2 లో



# కార్యకర్తలే మాకు కొండంత అండ

- ఎమ్మెల్యేలు ఉన్నా వెళ్లిపోయినా బీఆర్ఎస్కు పోయేదేమీ లేదు : హరీశ్రావు

**హైదరాబాద్, జూలై 17:**

ఎమ్మెల్యేలు ఉన్నా వెళ్లిపోయినా బీఆర్ఎస్కు పోయేదేమీ లేదని మాజీ మంత్రి హరీశ్రావు అన్నారు. వైఎస్ హయాంలోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను లాక్కున్నారని గుర్తు చేశారు. అప్పుడు కూడా బీఆర్ఎస్ పని అయిపోయిందని అన్నారని చెప్పారు. కానీ బీఆర్ఎస్కు ఏమీ కాలేదని, ఏమీ చేయలేకపోయారని పేర్కొన్నారు. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ ఏం తక్కువ చేసిందని హరీశ్రావు ప్రశ్నించారు. మహిపాల్రెడ్డిని మూడుసార్లు ఎమ్మెల్యేను చేసిందని

...మిగతాది 2 లో

# మత్తు మందు పై ఉక్కుపాదం

**హైదరాబాద్:**

రాష్ట్రంలో శాంతిభద్రతల సంరక్షణలో అలసత్వానికి తావివ్వొద్దని డీజీపీ జితేందర్ ఆదేశించారు. సీఎం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముందు డీజీపీ తన కార్యాలయంలో ఎస్పీలు, కమిషనర్లు, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమై మాట్లాడారు. 'ప్రజావాణి ద్వారా వచ్చే ఫిర్యాదులన్నీ తప్పనిసరిగా పరిష్కారమయ్యేలా చూడాలి. పోలీస్ స్టేషన్లకు వచ్చేవారితో మర్యాదపూర్వకంగా మసలుకోవాలి. ఎక్కడా విమర్శలకు తావులేకుండా ప్రవర్తించాలి. క్షేత్రస్థాయిలో పోలీసింగ్ను మెరుగుపరిచేందుకు ఎస్పీలు,



...మిగతాది 2 లో

# తెరుచుకున్న రత్న భాండాగారం

- అస్వస్థతకు గురైన ఎస్పీ

**ఒడిషా:**

ఒడిశాలోని పూరీ క్షేత్రంలో 46 ఏళ్ల తర్వాత రత్న భాండాగారం తెరుచుకుంది. ఒడిశా అధికారుల బృందం ఆదివారం విజయవంతంగా దీనిని ఓపెన్ చేసింది. ఆలయంలోని ఈ రహస్య గదిని తెరిచిన అనంతరం సిబ్బంది లోపలకు జాగ్రత్తగా ప్రవేశించారు. స్నేక్ క్యాచర్స్ తో పాటు వైద్య బృందాన్ని కూడా అక్కడే ఉంచారు. కానీ రత్నభాండాగారం లోపలకు వెళ్లిన ఎస్పీ పినాక్ మిశ్రా అస్వస్థతకు గురయ్యారు. దాంతో వైద్యులు ఆయనకు ప్రథమ చికిత్స అందించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు



...మిగతాది 2 లో

# రేషన్ కార్డులకు రుణమాఫీకి లింకా

**హైదరాబాద్, జూలై 17:**

రాష్ట్రంలో కొత్త రేషన్కార్డులను మంజూరు చేయలేదు. కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం ఇవ్వలేదు. దీంతో సుమారు 1012 లక్షల మంది కొత్త రేషన్కార్డులు, మార్పుల కోసం ఎదురు చూస్తున్నారు. రేషన్కార్డులకు సంబంధించి రాష్ట్రంలో పరిస్థితి ఈ విధంగా ఉంటే ప్రభుత్వం మాత్రం రుణమాఫీకి రేషన్కార్డులను ప్రామాణికంగా తీసుకోవాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో లక్షల మంది అర్హులు కూడా రుణమాఫీకి అనర్హులుగా మిగిలిపోయే ప్రమాదం ఏర్పడింది. కుటుంబం యూనిట్గా




...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## కార్యకర్తలే మాకు కొండంత అండ

గుర్తు చేశారు. గూడెం వెళ్లిపోయినా.. బీఆర్ఎస్ కార్యకర్తలు గుండె ధైర్యంతో ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ నమ్ముకున్నది కార్యకర్తలను, ప్రజలను మాత్రమే అని స్పష్టం చేశారు. పార్టీ మారే ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టామన్నా రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మాట తప్పారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డే ఇప్పుడు విపక్ష ఎమ్మెల్యేలను లాక్కుంటున్నారని అన్నారు.కాగా, పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరటం ఆ పార్టీ నేతలకు మింగుడు పడటం లేదు. ముఖ్యంగా పటాన్‌చెరు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిష్టానం నిర్ణయాన్ని తప్పుబడుతున్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసిన మహిపాల్‌రెడ్డిని పార్టీలో ఎలా చేర్చుకుంటారంటూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరీముఖ్యం గా కాంగ్రెస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి చేరికను తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలుస్తుంది. అందుకే మహిపాల్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక కార్యక్రమానికి కాటా శ్రీనివాస్‌గౌడ్ దూరంగా ఉన్నారు. కాటా వర్గానికి చెందిన నాయకులు బాహాటంగానే మహిపాల్‌రెడ్డి చేరికను వ్యతిరేకిస్తున్నారు. ఈ విషయమై కాటా, మహిపాల్‌రెడ్డి అనుచరుల మధ్య సోషల్ మీడియా వేదికగా రెండురోజులుగా వార్ కొనసాగుతున్నది.

## ఢిల్లీ హైకోర్టులోకేజ్రీవాల్ పిటిషన్

ఇప్పటికే జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కేజ్రీవాల్‌ను సీబీఐ జూన్ 26న అరెస్టు చేసింది. అదే నెల 20న ట్రయల్ కోర్టు ఆయనకు రెగ్యులర్ బెయిల్‌ను మంజూరు చేసిన విషయం తెలిసిందే.ట్రయల్ కోర్టు నిర్ణయంపై ఈడీ హైకోర్టును ఆశ్రయించగా బెయిల్‌పై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తర్వాత సీబీఐ ఆయనను జైలులో అరెస్టు చేసింది. అనంతరం మూడురోజుల పాటు కస్టడీకి తీసుకున్నది. తనను సీబీఐ అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ ఆయన ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా కోర్టు ఇరువర్గాల వాదనలు విని తీర్పును రిజర్వ్ చేసింది. రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై 29న వాదనలు విననున్నది. ఇప్పటికే ఈడీ కేసులో సుప్రీంకోర్టు ఢిల్లీ ముఖ్యమంత్రికి ఇటీవల బెయిల్‌ను మంజూరు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన సీబీఐ కేసులో జ్యుడీషియల్ కస్టడీపై తిహార్ జైలులో ఉన్నారు.

## రేషన్ కార్డులకు రుణమాఫీకి లింకా

రుణమాఫీ చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం.. రేషన్‌కార్డు ఆధారంగా కుటుంబ సభ్యులను గుర్తించాలని నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.రాష్ట్రంలో ప్రస్తుతం 90 లక్షల తెల్లరేషన్‌కార్డులు ఉండగా ఇందులో 2.81 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారు. అయితే కొన్నేండ్లుగా రాష్ట్రంలో కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ నిలిచిపోయింది. అదేవిధంగా కుటుంబ సభ్యులను చేర్చడం, తొలగించే అవకాశం కూడా లేకుండా పోయింది. దీంతో కొత్తగా పెండ్లి అయినవారు, కుటుంబం నుంచి వేరుపడినవారు కొత్త కార్డులు, మార్పుల కోసం ఎదురుచూస్తున్నారు. వీళ్లకు గతంలో అవకాశం లేకపోవడం, ఇప్పుడు కూడా అవకాశం రాకపోవడంతో అర్హులైనప్పటికీ రేషన్‌కార్డు దక్కలేదు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ప్రభుత్వం రుణమాఫీకి రేషన్‌కార్డు లింకు చేయడంతో వారంతా ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కొత్త రేషన్‌కార్డు లేకపోవడంతో అర్హత ఉన్నప్పటికీ రుణమాఫీ పొందలేకపోతున్నారు.వాస్తవానికి కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు అన్ని పథకాలకు రేషన్‌కార్డును ప్రామాణికంగా తీసుకొని అమలు చేస్తున్నది. దీనిపై గతంలోనే విమర్శలొచ్చాయి. కొత్త రేషన్‌కార్డులు ఇవ్వకుండా పథకాలకు రేషన్‌కార్డును లింకు చేయడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీంతో ప్రభుత్వం త్వరలోనే కొత్త కార్డులు జారీ చేస్తామని ప్రకటించింది. కానీ, అధికారంలోకి వచ్చి ఏడు నెలలైనా కొత్త కార్డుల జారీకి చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు కూడా కొత్త కార్డులు జారీ లేకుండా రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించి రేషన్‌కార్డును లింకు పెట్టింది. ఈ నేపథ్యంలో కొత్త కార్డులు ఇవ్వకుండా రుణమాఫీకి రేషన్‌కార్డును ఏవిధంగా లింకు చేస్తారనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.

## తెరుచుకున్న రత్న భాండాగారం

తెలిపారు. తలుపులు తెరిచేందుకు ఒడిశా హైకోర్టు మాజీ జడ్జి బిశ్వనాథ్ రథ్, జగన్నాథ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అరబింద పాఢీతోపాటు ASI సూపరింటెండెంట్ లోపలికి వెళ్లారు. వీళ్లతోపాటు నలుగురు సహాయకులు వెళ్లినట్లు సమాచారం. కాగా, రత్న భాండాగారంలో నిధిని తరలించేందుకు పెద్ద చెక్క పెట్టెలను ప్రభుత్వం సిద్ధం చేసింది. వాటిని ప్రత్యేక వాహనంలో పూరీ ఆలయం వద్దకు చేర్చారు. పూరీలోని జగన్నాథ ఆలయాన్ని 12వ శతాబ్దంలో నిర్మించారు. ఆలయంలోని రత్న భాండాగారంలో జగన్నాథ స్వామి, సుభద్ర, భలభద్రలకు చెందిన విలువైన ఆభరణాలను భద్రపరిచారు. ఈ భాండాగారాన్ని తెరిచే ముందు కీలకమైన క్రతువు 'ఆజ్ఞ'ను నిర్వహించారు. కాగా, ఈ రహస్య గదిని తెరిచే సందర్భంగా పాములు పట్టే బృందాలను కూడా మోహరించారు. నాలుగున్నర దశాబ్దాలుగా గదిని మూసి ఉంచడంతో, లోపల విషసర్పాలు ఉంటాయన్న అనుమానంతో పాములు పట్టే నిపుణులను సిద్ధంగా ఉంచారు.

## మత్తు మందు పై ఉక్కుపాదం

కమిషనర్లతోపాటు ఇతర అధికారులు తరచూ తనిఖీలు నిర్వహిస్తుండాలి. శాంతిభద్రతలను ఎప్పటికప్పుడు సమీక్షించాలి. పోలీసింగ్పై ప్రజల స్పందన తెలుసుకోవాలి. రాష్ట్రంలో మత్తుమందుల ఊసే వినపడకూడదని ముఖ్యమంత్రి పదేపదే చెబుతున్నారు. అందుకు అంతా కలిసికట్టుగా కృషిచేయాలి. అవసరమైతే సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చే ఆలోచన కూడా ఉంది. పోలీస్ స్టేషన్ల వారీగా డ్రగ్స్ నివారణపై దృష్టి పెట్టాలి. ఎస్సీఎస్టీలు, మహిళలకు సంబంధించిన కేసుల విషయంలో త్వరితగతిన చర్యలు తీసుకోవాలి అని డీజీపీ ఆదేశించారు. సమావేశంలో అదనపు డీజీలు మహేశ్ భగవత్, శిఖా గోయల్, అభిలాష బిస్త్, వి.వి. శ్రీనివాసరావు, విజయ్కుమార్, స్టీఫెన్ రవీంద్ర, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనర్లు శ్రీనివాసరెడ్డి, అవినాష్ మొహంతి, సుధీర్బాబు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం

- వీధికుక్కల దాడిలో మరో చిన్నారి మృతి



**మేడ్చల్:**

మేడ్చల్ జిల్లా జవహర్ నగర్లో మంగళవారం రాత్రి దారుణం చోటు చేసుకుంది. వీధికుక్కల దాడిలో ఏడాదిన్నర బాలుడు మరణించాడు. ఇంటి బయట ఆడుకుంటున్న బాలుడిపై ఎగబడ్డ కుక్కలు. కొంతదూరం ఈడ్చుకెళ్లి మరీ దాడి చేశాయి. ఈ ఘటనలో మెదడులో కొంత భాగం కూడా బయటపడింది. దీంతో తీవ్రగాయాలైన బాలుడు మృతి చెందాడు.

సిద్దిపేట జిల్లా మిరిదొడ్డి గ్రామానికి చెందిన భరత్‌లక్ష్మీ దంపతులకు విహాన్ అనే ఏడాదిన్నర కుమారుడు ఉన్నారు. పని కోసం, బతుకుదామని నెల కిందట హైదరాబాద్కు వచ్చారు.జవహర్నగర్లోని ఆదర్శ్ నగర్లో నివాసం ఉంటున్న లక్ష్మీ సోదరుడి ఇంట్లోనే ఉంటున్నారు. మంగళవారం రాత్రి 7 గంటల సమయంలో విహాన్ ఇంటి ఎదుట ఆడుకుంటున్నాడు. అప్పుడే గుంపులుగా వచ్చిన వీధికుక్కలు ఒక్కసారిగా విహాన్పై దాడి చేశాయి. కుక్కల దాడిలో విహాన్ మరణించడం స్థానికంగా కలకలం సృష్టించింది. జవహర్నగర్లో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని.. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు సమస్యను పట్టించుకోలేదని, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రాజెక్టుల నిర్మాణాల నిర్మాణాలకు రూట్ మ్యాప్

- 2025, డిసెంబర్ నాటికి పాలమూరు జిల్లాలో ప్రాజెక్టుల పూర్తి
- ముఖ్యమం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ అమలుకు నిరంతర ప్రక్రియ
- ఆగస్టు 15 న రాజీవ్ గాంధీ కెనాల్(సీతారామ ప్రాజెక్ట్)ప్రారంభం
- రాష్ట నీటి పారుదల& సివిల్ సప్లై శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**హైదరాబాద్ జూలై 17:**

'రాష్ట్రంలోనీ ప్రాజెక్టుల నిర్మాణాల వేగవంతానికి నీటి పారుదల శాఖా రూట్ మ్యాప్ రూపొందించుకుందని రాష్ట్ర నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖామంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల మహబూబ్నగర్ పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు 2025 డిసెంబర్ నాటికి ఆ జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నట్లు ఆయన వెల్లడించారు.పాలమూరు రంగారెడ్డి తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టల పురోగతి తో పాటు నిర్మించాల్సిన ప్రాజెక్టుల పై బుధవారం రోజున జలసౌద లో నీటిపారుదల అధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. నీటి పారుదల శాఖా కార్యదర్శి రాహుల్ బొజ్జ,అదనపు కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,నీటిపారుదల శాఖా సలహాదారు అదిత్యా దాస్,ఇ యన్ సి అనిల్ కుమార్ సంబంధిత అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా బేసిన్ పరిధిలోని పాలమూరురంగారెడ్డి ప్రాజెక్ట్ తో పాటు మహబూబ్నగర్ జిల్లాలోని కోయిల్ సాగర్,ఆర్ బి ఎల్ ఐ యస్,జే. ఎన్.ఎల్.ఐ .యస్,డిండి ఎల్ ఐ యస్,ఏ.యం.ఆర్ యస్ ఎల్ బి సి ,నెట్టెంపాడు, భీమా,కల్వకుర్తి ఎల్ ఐ సి లతో పాటు గోదావరి బేసిన్ పరిధిలోని చిన్న కాళేశ్వరం, నిల్వాయి ప్రాజెక్ట్,పాలెం వాగు,మత్తడి వాగు,యస్.ఆర్ యస్.పి ఫేస్2,చనాకా కోరాట,లోయర్ పెన్ గంగా, దేవాదుల, మోదీ కుంటవాగు,యస్.వై.పి ॥,జే సి ఆర్ డి ఎల్ ఐ యస్, సీతారామ ఎల్ ఐ యస్ లపై సమగ్రమైన సమీక్ష నిర్వహించినట్లు ఆయన తెలిపారు.వీటిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రాజెక్ట్ లతో పాటు గోదావరి బేసిన్ పరిధిలోని చిన్న కాళేశ్వరం, మోదీకుంట,లోయర్ పెన్ గంగా, చనాక కోరాట,శ్రీపాద ఎల్లంపల్లి,జే సి ఆర్ డి ఎల్ యస్ తదితరాలు పూర్తి చేసేందుకు 8,000 కోట్ల పై చిలుకు అవుతుందన్న అంచనాకు అధికారులు వచ్చారన్నారు.అయితే అదే సమయంలో 2025 డిసెంబర్ మాసాంతానికి పూర్తి చేయాలన్న నిర్దేశిత లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించుకున్న తాము నీటి పారుదల శాఖకు అదనంగా మరో 11 వేల కోట్ల బడ్జెట్ ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆర్థిక శాఖాకు పంపాలని నిర్ణయించామన్నారు.రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ లో 28,000 కోట్లు నీటి పారుదల శాఖాకు కేటాయించగా అందులో గత ప్రభుత్వం ప్రాజెక్ట్ ల నిర్మాణాల పేరుతో చేసిన అప్పులకు కడుతున్న వడ్డియే 18,000 కోట్లు అని మరో రెండు వేల కోట్లు జీత భత్యాలకే ఖర్చు అవుతున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు. అందుకే అదనపు బడ్జెట్ ను సమీకరించుకుని సకాలంలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఆరు లక్షల పై చిలుకు ఎకరాలు సేద్యంలోకి తేవాలన్న లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు.అందులో భాగంగా ప్రాధాన్యత క్రమంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలను ఏ,బి,సి కేటగిరీలుగా విభజించామన్నారు.ఇప్పటికే పూర్తి కావొచ్చిన వాటిని ఏ కేటగిరీలో, ఆ తరువాత బి,ఆ తరువాత సి లుగా విభజించడం జరిగిందన్నారు.ఏ కేటగిరీలో 240.66 కోట్లతో 47,882 ఏకరాల ఆయకట్టును సేద్యం లోకి తీసుకొస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అదే విదంగా ఆన్ గోయింగ్ ప్రాజెక్టులుగా నిర్మితమౌతున్న ప్రాజెక్టులకు సుమారు 7,500 కోట్ల పై చిలుకు అంచనా వ్యయంతో 5,84,770 ఎకరాల ఆయకట్టు భూమిని సేద్యం లోకి తీసుకరానున్నట్లు ఆయన చెప్పారు. అదే విదంగా నిర్మల్ జిల్లా సదర మాట్ ప్రాజెక్టు ను ఈ నేల చివరి నాటికి ,ఖమ్మం జిల్లాలో రాజీవ్ కెనాల్ (సీతారాం ప్రాజెక్ట్ ) ను ఆగస్టు 15 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# తాత్కలిక ఉద్యోగులతోనే హెచ్ఎండీఏ

**హైదరాబాద్, జూలై 17:**






హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దడంలో హెచ్ఎండీఏది కీలక పాత్ర. ఏడు జిల్లాల పరిధిలో విస్తరించి, మౌలిక వసతులు, భవన నిర్మాణ అనుమతులలో అత్యంత ప్రముఖ పాత్రను పోషిస్తుంది. హైదరాబాద్ పరిధిని విస్తరించేలా, అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామంటూ ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. అదే సమయంలో హెచ్ఎండీఏను మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. కానీ, సంస్థ బలోపేతానికి అవసరమైన మానవ వనరుల కొరత ఇప్పుడూ ఆ సంస్థను వేధిస్తున్నాయి. ఏళ్లుగా ఉద్యోగాల భర్తీ లేకపోవడంతో, డిప్యూటేషన్ ఉద్యోగులతో నెట్టుకొస్తుంది. దీంతో హెచ్ఎండీఏ అధికారులను పూర్తి స్థాయిలో అమలులోకి రావడంలో జాప్యం జరుగుతుంది. గడిచిన కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాలను ఇకనైనా భర్తీ చేస్తే గానీ హెచ్ఎండీఏ బలోపేతం సాధ్యం కాదనీ పలువురు ఉద్యోగులు చెబుతున్నారు.భారీ లే అవుట్లు, ఎకరాల్లో ల్యాండ్ పూలింగ్ ప్రాజెక్టులు, సిటీ నలువైపులా కొత్త కొత్త టౌన్‌షిప్‌లకు అనుమతులు ఇవ్వడంలో హెచ్ఎండీఏదీ ప్రధాన పాత్ర. అంతే కాకుండా నగరానికి మణిహారంగా ఉన్న ఓఆర్ఆర్ నిర్వహణ, అవుటర్‌కు సమీపంలో లంగ్ స్పేస్‌ను పెంచడంలో కీలకమైన అర్బన్ ఫారెస్ట్ పార్కుల నిర్మాణంతో పాటుగా మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణం వంటి వ్యవహారాలన్నీ హెచ్ఎండీఏ నిర్వహిస్తోంది. ఇందులో ప్లానింగ్, ఇంజనీరింగ్‌తో పాటు అర్బన్ ఫారెస్ట్రీ వంటి ప్రధాన విభాగాలు ఉండగా, హెచ్ఎండీఏ ఇప్పటివరకు ఎన్నో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులు, నిర్మాణ అనుమతులను జారీ చేసింది. ఓ వైపు నిర్మాణ అనుమతులకు ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చినా, నిర్మాణ అనుమతులను పర్యవేక్షించడానికి ప్లానింగ్ విభాగంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. అదే విధంగా కీలకమైన ప్రాజెక్టులను చేపట్టే ఇంజనీరింగ్ విభాగం కూడా చాలీచాలనీ సిబ్బందితో నెట్టుకొస్తుంది. ఎక్కడా ఏ ప్రాజెక్టును చేపట్టాలి. ఎప్పుడూ వాటిని పూర్తి చేయాలనే విషయాలను పర్యవేక్షించేందుకు సిబ్బంది కరువైంది. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్ఎండీఏ పరిధిని ట్రిపుల్ ఆర్ వరకు విస్తరించాలనే ప్రతిపాదనలను తెర మీదకు తీసుకువస్తున్న తరుణంలో, సిబ్బంది కొరత ఇప్పుడు ఆ విభాగంలో చర్చనీయాంశంగా మారింది. 18 ఏండ్ల కిందట హెచ్ఎండీఏకు 600 పోస్టులు మంజూరైతే, ఇప్పటివరకు ఉద్యోగుల సంఖ్య 15శాతం లోపే ఉంటుంది. ఇక ఉద్యోగులందరినీ డిప్యూటేషన్, అవుట్ సోర్సింగ్ విధానంలో ఎప్పుడో భర్తీ చేసిన సిబ్బందితోనే ఇప్పటికీ నెట్టుకొస్తున్నారు. ఇన్నాళ్లుగా డిప్యూటేషన్ విధానంలో నెట్టుకొచ్చినా, పరిధిని పెంచే యోచనలో ఉన్న ప్రభుత్వానికి భర్తీ విషయంపై దృష్టి పెట్టాలని అంటున్నారు. ప్రధానంగా ప్రభుత్వ ఖజానా నింపడంలో కీలకమైన ప్లానింగ్ విభాగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటివరకు మాతృ సంస్థ ఉద్యోగులను కాదనీ, డిప్యూటేషన్‌పై వచ్చిన అధికారులే వ్యవహారాలు చక్కబెట్టుస్తున్నారు. ఈ క్రమంలో బిల్డింగ్, లే అవుట్ అనుమతుల విషయంలో కీలకమైన ఈ విభాగాన్ని పూర్తి స్థాయిలో మాతృ సంస్థ ఉద్యోగులను తీసుకు రావడం వలన, పాలన వ్యవహారాల్లోనూ పారదర్శకత పెరుగుతుంది. కానీ, ప్రభుత్వం అవేవీ పట్టనట్లుగా కేవలం పరిధి పెంచి ఉన్న సిబ్బందితోనే నెట్టుకొస్తూ రెవెన్యూ పెంచుకునేందుకు దృష్టి సారించినట్లుగా తెలుస్తోంది. సిబ్బంది కొరత కారణంగా పని ఒత్తిడి పెరుగుతుందే తప్పా...సమర్థవంతంగా పనిచేసే సిబ్బంది లేరని హెచ్ఎండీఏ వర్గాలు చెబుతున్నాయి. అధికారంలోకి వస్తే లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామంటూ చెప్పిన కాంగ్రెస్ అధినేత రేవంత్ రెడ్డి, ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాల భర్తీపై ఒక్కసారి కూడా చర్చించలేదు. ప్రధానంగా ప్రభుత్వానికి రెవెన్యూ తీసుకు రావడం లో కీలకమైన ప్లానింగ్ విభాగాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు. తాజాగా అరకొర సిబ్బందితో నెట్టుకొస్తున్న ఉద్యోగులు, పూర్తి స్థాయి సిబ్బందిని నియమించాలని ప్రభుత్వానికి లేఖ రాశారు. ఈ లేఖలో జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ల కొరత తీవ్రంగా ఉందన్నారు. 44 మంది ఉండాల్సిన విభాగంలో కేవలం ఒక్కరే ఉన్నారని, మిగిలిన వారంతా అవుట్ సో ర్సింగ్, డిప్యూటేషన్‌పై వచ్చినవారే ఉన్నారు. అదే విధంగా ఏఈఈ, జూనియర్ అసిస్టెంట్లు, అర్కిటెక్చరల్ డ్రాఫ్ట్‌మెన్, టైపిస్టులు ఇలా 200కు పైగా ఉద్యోగుల భర్తీ తక్షణమే చేయాలని కోరింది. అదే సమయంలో ఉద్యోగాల భర్తీ చేయకపోవడంతో అన్ని రిటైర్డ్ అయ్యేవారితో వి భాగాలన్నీ ఖాళీ అవుతున్నాయని హెచ్ఎండీఏ వర్గాలు పేర్కొన్నాయి. ఈ క్ర మంలో ఉద్యోగులకు వచ్చే ప్రమోషన్లలో అన్యాయం జరుగుతుందని, ఉన్నత స్థాయి క్యాడర్లలో ఉండే ఉద్యోగాలకు డీ టీసీపీ, ఇతర ఇతర ఇంజనీరింగ్ శాఖల నుంచి ఉద్యోగులు రావడంతో, మాతృ సంస్థలో నియమితులైన ఉద్యోగులు పదోన్నతి అవకాశాలను కోల్పోతున్నారని చెబుతున్నారు. ఈ క్రమంలో హెచ్ఎండీ ఏ పరిధిని పెంచాలని భావిస్తున్న ప్రభుత్వం తొలుత పూర్తి స్థాయి సిబ్బంది నియామాకంపై దృష్టి పెట్టాలన్నారు. సరిపోయేంత సిబ్బంది ఉన్నప్పుడే హెచ్ఎండీఏ పాలనా వ్యవహారాలు మెరుగుపడతాయని, లేదంటే ఆదాయ వనరులను కోల్పోయే అవకాశం ఉంటుందని హెచ్ఎండీఏ వర్గాలు పేర్కొన్నాయి.

# ఆ మహీంద్రా కారుపై బంపర్ ఆఫర్

ఏకంగా రూ.2.2 లక్షల వరకూ తగ్గింపు

**ముంబయి:**




భారతదేశంలో మహీంద్రా కార్లకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. అందువల్ల మహీంద్రా కార్లు అమ్మకాల్లో ఎప్పకప్పుడు రికార్డులను సెట్ చేస్తూ ఉంటాయి. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో కొన్ని మోడల్స్ కార్లపై ఇటీవల మహీంద్రా కంపెనీ ఆఫర్లను ఇస్తుంది. మహీంద్రా ఎక్స్‌యూవీ 700 కారు రిలీజ్ చేసి మూడు సంవత్సరాలు అయిన సందర్భంగా మహీంద్రా & మహీంద్రా ఆ కారుపై రూ. 2.2 లక్షల వరకు భారీ తగ్గింపులను ప్రకటించింది. అయితే ఈ తగ్గింపు పరిమిత కాలానికి మాత్రమే అందుబాటులో ఉంటుంది. రేంజ్ టాపింగ్ ఏఎక్స్7 వేరియంట్లకు మాత్రమే ఈ తగ్గింపు వర్తిస్తుంది. మహీంద్రా ఏఎక్స్7 శ్రేణి రూ. 21.44 లక్షల ఎక్స్‌షోరూమ్ ధరతో ప్రారంభమైంది. ఇప్పుడు తగ్గింపుతో ఈ కారు ధర రూ. 19.69 లక్షలకు లభిస్తుంది. టాప్ స్పెక్స్‌తో వచ్చే ఏఎక్స్7 లగ్జరీ ఏడబ్ల్యూడీ వేరియంట్ తగ్గింపు ధరతో రూ. 24.99 లక్షలు లభిస్తుంది. తాజాగా తగ్గింపులతో బెంగళూరులో మహీంద్రా ఎక్స్‌యూవీ 700 టాప్‌ఆఫ్‌దిలైన్ ఏఎక్స్7 ఏడబ్ల్యూడీ డీజిల్ వేరియంట్ ఆన్‌రోడ్ ధర రూ. 31.5 లక్షలుగా ఉంటే ఢిల్లీలో మైక్రో ఎస్‌యూవీ ధర 29.62గా ఉంది. ముంబైలో రూ.30.2 లక్షలు, చెన్నైలో రూ.31.5 లక్షలు, హైదరాబాద్‌లో ఈ ఎస్‌యూవీ తగ్గింపుల అనంతరం రూ.31 లక్షలకు అందుబాటులో ఉంది. అలాగే కోల్‌కత్తాలో రూ.27.87 లక్షలు, లక్నోలో 28.97 లక్షలు, జైపూర్లో రూ.29.92 లక్షలు, అహ్మదాబాద్‌లో రూ.28 లక్షలు, ఇండోర్‌లో రూ.30.87 లక్షలుగా ఉంది. ఇక ఫీచర్ల విషయానికొస్తే టాప్‌ఆఫ్‌లైన్ ఏఎక్స్7 మోడల్ లెవెల్ 1 ఏడీఏఎస్, ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్, ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ కోసం ట్విన్ డిజిటల్ స్క్రీన్లు, పనోరమిక్ సన్రూఫ్, 360 డిగ్రీ కెమెరా, డ్యూయల్‌జోన్ క్లైమేట్ కంట్రోల్, ఎలక్ట్రికల్‌గా సర్దుబాటు చేసేలా డ్రైవర్ సీటు వంటి ఫీచర్లు యువతను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. వెంటిలేటెడ్ సీట్లు, ఏడు ఎయిర్‌బ్యాగ్లు, లెథరెట్ సీట్ అప్హోల్స్టరీ, 12 స్పీకర్లతో 3డీ సౌండ్ సిస్టమ్ వంటివి ఈ కారు ప్రత్యేకతలుగా ఉన్నాయి. మహీంద్రా ఎక్స్‌యూవీ 700 రెండు ఇంజిన్ ఎంపికలతో వస్తుంది. 2.0లీటర్, 4సిలిండర్, టర్బోచార్జ్ పెట్రోల్ ఇంజన్ 200 హెచ్‌పీ శక్తిని, 380ఎన్ఎం టార్క్‌ను విడుదల చేస్తుంది. గేర్బాక్స్ ఎంపికల విషయానికి వస్తే 6 స్పీడ్ మాన్యువల్, 6స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్ ఫీచర్లు ఆకట్టుకుంటాయి. మరో ఇంజిన్ విషయానికి వస్తే 2.2లీటర్, 4సిలిండర్, టర్బోచార్జ్డ డీజిల్ ఇంజన్. ఇది రెండు స్టేట్స్ ఆఫ్ ట్యూన్‌తో వస్తుంది. పెట్రోల్ మాదిరిగానే, డీజిల్ ఇంజన్ కూడా 6స్పీడ్ మాన్యువల్, 6స్పీడ్ టార్క్ కన్వర్టర్‌తో వస్తుంది.

# ప్రజాస్వామ్యమా!? హింస వాదమా..!?

తుపాకీ సంస్కృతికి శ్రీకారం చుట్టింది ఎవరు!?

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పై కాల్పుల కలకలం...

ప్రజాస్వామ్యంలో అమెరికా దేశం ప్రజాస్వామ్యానికి అర్థం ఏం చెబుతోంది!?

గన్ కల్చర్ రేపటి సమాజానికి పెను ప్రమాదమా కాదా!?

ప్రజాస్వామ్య దేశాలలో గన్ కల్చర్ ఎప్పటినుండి వచ్చింది!?

డోనాల్డ్ ట్రంప్ విజయం ఖాయం అయిపోయినట్టేనా....!?

గన్ కల్చర్ తో అమెరికా దేశం ఎంత మందిని పొట్టన పెట్టుకుంది.....





✍ కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత గాయకులు, సామాజిక ఉద్యమకారులు

- ఇలా ప్రపంచంలోని అతిపెద్ద దేశంగా అభివృద్ధి చెందిన దేశంగా పేరుపొందిన అమెరికా దేశంలో అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ పై కాల్పుల కలకలం ఇప్పుడు ప్రపంచ దేశాలను ఆలోచింపజేస్తోంది. ఇలాంటి ఎన్నో అంతర్జాతీయ విషయాలపై జయభేరి సగర్వంగా సంధిస్తున్న కౌంటర్ విత్ కడారి కామెంట్ కి స్వాగతం పలుకుతూ దోనాల్డ్ ట్రంప్ తుపాకీ విష సంస్కృతి కాల్పుల కలకలం అనే విషయంపై ప్రత్యేక కథనం ఇక చదవండి...

✍ జయభేరి, హైదరాబాద్ :

1835లో గన్ కల్చర్ కు శ్రీకారం పడింది. ఇక 1865 నుంచి అనేక విధాలుగా గన్ కల్చర్ రూపాంతరం చెందుతూ ఆయా దేశాల్లో ఎక్కువగా మితిమీరిపోతూ వస్తోంది. ఇక అమెరికా విషయానికొస్తే అక్కడి అధ్యక్షులు జాన్ కెనడి రూల్స్ బెల్ట్ ఇలాంటి ఎంతోమంది ఆ దేశ అధ్యక్షులను పట్టణ పెట్టుకుంది గన్ కల్చర్. ఇక 1963 లో అబ్రహం లింకన్ హత్య తర్వాత ప్రజాస్వామ్యం కాస్త రాజకీయ హింసగా మారిపోయి కొత్త నిర్వచనానికి రూపుదిద్దుతుంది అమెరికా ప్రభుత్వం. వైట్ హౌస్ లో ఎవరు కూర్చోవాలి అనే ప్రజాస్వామ్య యుద్ధంలో పూర్తిగా తుపాకీ కాల్పుల మూతలతోనే అధ్యక్ష పదవికి అర్హుడను నేనే అనే సానుభూతిని అడ్డం పెట్టుకొని మొత్తానికి మరొకసారి డోనాల్డ్ ట్రంప్ వైట్ హౌస్ లో కూర్చోబోతున్నాడు అనేది జగమెరిగిన సత్యం. మొట్టమొదలు అమెరికా అధ్యక్ష హోదాలో ఉన్న అభ్యర్థులకు అధ్యక్షులకు భద్రత వలయం సరిగ్గా లేకపోవడం వలన అధ్యక్షులు అభ్యర్థులు తుపాకీ కాల్పుల్లో చనిపోతున్నారు అనే వాదన బలంగా విన పడుతోంది. ప్రపంచ ప్రజాస్వామ్యంలో అసలు ఈ తుపాకీ హింసవాదం శ్రీకారం చుట్టింది అమెరికా ప్రభుత్వమే... ఆ దేశంలో ఇప్పటికీ ప్రతి ముగ్గురిలో ఇద్దరికీ ఒక తుపాకీ ఉంటుంది అంటే ఆశ్చర్యపోనక్కర్లేదు ఇది సత్యం. ఇదే గన్ కల్చర్ ఇవాళ ట్రంప్ పై కూడా హత్య ప్రయత్నం జరపడం ఎన్నో ఒత్తిడిలకు వర్గాలకు తావు లేకపోలేదు.. ఒక రకంగా చెప్పాలంటే భద్రత ప్రమాణాలు సరిగ్గానే ఉన్న ఇక్కడ మనం ఆలోచన చేసుకోవాల్సింది ఒక్కడు ప్రేరేపితమై హింసవాదం చేయాలనుకుంటే అది ఏ భద్రత వలయానికి తెలిసే ప్రసక్తి లేదు. అలాగే గుంపుగా ఏర్పడి దాడి చేయాలి అని అనుకుంటే ఎవరు ఒకరు భద్రత వలయానికి లీక్ చేసే అవకాశం ఉంటుంది. కాబట్టి ఇక్కడ అధ్యక్షుడుపై గన్ ఎక్కువ పెట్టి కాల్చింది క్రూ ప్స్ అనే వ్యక్తి. ఇతను డ్రంప్ ను ఎందుకు గంతో కాల్చాలి అనుకున్నాడు అనే మూలాలను ఒక్కసారి విశ్లేషణ చేసుకుంటే....

అక్కడి పత్రిక వాషింగ్టన్ టైమ్స్ అనే పత్రిక వివరణత్మక కథనాన్ని ప్రచురించింది. ప్రజాస్వామ్యం అని పిలిపించుకునే అమెరికా దేశంలో హింసవాదం హెచ్చు మీరిపోయి ప్రజాస్వామ్యం కాస్త హింసవాదంగా తలెత్తుతూ గన్ కల్చర్కు శ్రీకారం చుట్టింది. అమెరికాలో ఒక వర్గం కొలంబియా మరో వర్గం పాలస్తీనా హింసవాదం తక్కువ హక్కుల గురించి మాకు ఎక్కువ హక్కులు కావాలని ఒక వర్గం యువత ఆందోళన ఇదే అమెరికా భవిష్యత్తుకు గన్ కల్చర్ విధానాన్ని మొదలుపెట్టింది. అంతేకాకుండా ట్రంప్ కు సంబంధించి తనపై 40 క్రిమినల్ కేసులు కూడా ఉన్నాయి. గతంలో అధ్యక్షుడిగా ఉన్నప్పుడు కూడా క్యాపిటల్ పై దాడి చేసిన దీనిపై ఎలాంటి ఈ చర్యలు అన్నాడు ట్రంప్ తీసుకోలేదు అంటే ఒకరకంగా హింసను ప్రోత్సహించడమే అన్న విధంగా మారిపోయింది.

ఇంకో విధంగా చెప్పాలంటే స్లాబరి బానిసత్వం వీటి వలలో అనేకమంది పేద ప్రజలు అంటే ఒక వర్గం వాళ్లు ఆ దేశ సైన్యం చేతిలో వేలాది మందిని కోల్పోయారు. అలాగే యూనియన్ ఆర్మీ చేతిలో కూడా ఒక వర్గం దేశ ప్రజలు పూర్తిగా ప్రాణాలను అర్పించారు ఒకరకంగా అంతర్ముఖ యుద్ధంలో హింసవాదమే ప్రత్యేకంగా ఏర్పాటు జరిగి ప్రభుత్వమే దానికి ప్రత్యక్షంగా పరోక్షంగా బాధ్యత వహించినట్టుగా ప్రజాస్వామ్యం అని పిలవబడే అమెరికా దేశంలో హింసవాదం ఎక్కువగా పెట్రేకి పోవడానికి ప్రధాన కారణం జరిగింది. ఒకవైపు సంస్కరణల పేరుతో ఇంకో వైపు హింసవాదం నియంత్రణ లేకపోవడం లాంటివి అమెరికాలోనే కాదు యూకే జపాన్ ఆస్ట్రేలియా ఆయా దేశాల్లో చూసుకుంటే వీటిపై ఎక్కువ ఆంక్షలు నియంత్రణ ఉంది కానీ ఇదే అమెరికా దేశంలో మాత్రం సంస్కరణలు పేరుతో హింసవాదం పెట్రేగిపోతున్న నియంత్రణ కొరవై పోవడం వల్ల గన్ కల్చర్ కి ఎక్కువగా ఆ దేశ యువత మొగ్గు చూపారు. ఎన్నికలు వస్తున్నాయంటే చాలు ఒక రకంగా ఆయా దేశ రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్ష పదవిలో ఉన్న వాళ్ళు సైతం ఇలాంటి గన్ కల్చర్కు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయం చేయడమే... ఇదే కాకుండా అక్కడి గన్ కల్చర్ను ప్రేరేపించే విధంగా అక్కడ ఉన్న దేవాలయాల్లోనూ షాపింగ్ మాల్స్ లోను సినిమా హాల్లోనూ వారు తీసే సినిమాలు ఏవైనా సరే గన్ కల్చర్ను ప్రోత్సహిస్తున్నట్టుగానే ఉంటాయి.. మొత్తానికి 60 నుంచి 70% ప్రజలు గన్ కాల్చడం అంటే ఒక హీరో అనే విధంగా తయారవ్వడం అక్కడి దేశ ప్రజల యువత ఆకర్షణగా నిలిచిపోయింది గన్ కల్చర్...

2021 ట్రంప్ ఎన్నికల ప్రచారంలో కాల్పులు జరిగాయి దానికి ప్రధాన కారణం ఆ దేశ అధ్యక్షుడిగా ట్రంప్ యొక్క మొండితనం ఓటమిని ఒప్పుకోకపోవడం చివరి వరకు ఎన్నికల రణరంగంలో పోరాడడం దీనివలన ఎక్కువ యువత గన్ కల్చర్ కి అలవాటు పడి హింసవాదంగా ప్రజాస్వామ్యం చోటుచేసుకుంది. ఇక ఇజ్రాయిల్ పాలస్తీనా రెండు వర్గాలుగా ఏర్పడ్డాయి అక్కడి ప్రజలు రెండు వర్గాలుగా ఏర్పడిపోయి భవిష్యత్తులో ఒక వర్గం ఇంకో వర్గం బానిసత్వంలోకి మొక్కకుండా ఎవరికి వారే పై చేయిగా గెలుపొందడానికి వైలెన్స్ నే నమ్ముకోవడం జరుగుతూ వస్తోంది. అది సాలుదన్నట్టు ప్రజాస్వామ్యంలో పొలిటికల్ పార్టీస్ అన్నీ కూడా అక్కడి దేశంలో గన్ కల్చర్ను రెచ్చగొడుతుండే విధంగా యువతను కాస్ట్ ఇజం వైపు నడిపిస్తూ రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తూ యువతను ఆకర్షించే విధంగా ఎన్నికల ప్రచారాలు జరుగుతూ ఉంటాయి. ఇది మన భారత దేశంలో కూడా కాస్ట్ ఇజం మతం కులం అనే విధాలుగా మన దేశ ప్రజాస్వామ్యంలో ఒక కరోనా వైరస్ల పాతుకుపోయి యువతను కూడా ఒకవైపు వర్గానికి మళ్ళించే ప్రయత్నం జరుగుతూ వస్తుంది. ఇలాగే జరిగితే రానున్న మరి పది నెలల్లో పూర్తిగా ప్రజాస్వామ్య వ్యవస్థలో క్యాస్ట్ ఇజం కులం మతం ఆధారంగా నడిచే ఎన్నికలు కానీ జరిగే ఎన్నికలు ఏర్పడిన ప్రభుత్వాలు కానీ ఎక్కువ మనుగడం సాధించలేవు..

ఇక అమెరికాపై తుపాకుల కలకలం గన్ కల్చర్ ప్రభావం ఎక్కువగా పడిపోయే అవకాశం లేకపోలేదు. ఎన్నికలనేవి ఒక ఛాలెంజ్తో అనేక సవాళ్లతో సాగే రాజకీయ ప్రక్రియ. అమెరికాలో ఎన్నికలు జరుగుతున్నాయని విషయం తెలిసినప్పటి నుంచి డెబ్బై శాతం వరకు నిర్వాహణ అధికారాలు చేపట్టే భద్రత వలయాన్ని కూడా భద్రత ముప్పు బెదిరింపులు వస్తాయనేది జగమెరిగిన సత్యం. అలాగే 30% మంది ఎన్నికల అధికారులు కూడా బెదిరింపులు వస్తాయి. ఏకంగా అక్కడ దేశ గవర్నర్ కూడా కిడ్నాప్ చేస్తామని బెదిరింపులు కూడా వస్తాయంటే అమెరికా ప్రజాస్వామ్యం పేరుతో ముసుగు కప్పుకొని హింస వాదాన్ని ప్రేరేపిస్తూ ప్రత్యక్షంగా పరోక్షంగా ఎన్నికల సమయంలో ఆయా దేశ రాష్ట్ర అధ్యక్షులు అభ్యర్థులు కూడా హింస వాదాన్ని ప్రేరేపితంగా మార్చుకొని యువతను క్యాస్ట్ ఇజం పేరుతో ఒక వర్గం వైపు మళ్ళించి గన్ కల్చర్కు యువతని బలి చేసే నీచ సంస్కృతికి దిగజారుతుంది అమెరికా ప్రభుత్వం. అలాగే 81 శాతం ఇమిగ్రేషన్ అయిపోయి అక్కడి ప్రజలు ఈస్ట్ వెస్ట్ కి రెండు వర్గాలుగా మారిపోయి ఎవరి సామర్థ్యాలు వాళ్ళు ప్రకటించుకునే విధంగా మారిపోతున్న ఈ తరుణంలో ఆ దేశ ఆర్థికంగా మూలాలు దెబ్బ తినే అవకాశం లేకపోలేదు. చివరగా అమెరికా కాల్పుల అనంతరం నేర్చుకోవాల్సిన పాఠాలను ఒక్కసారి విశ్లేషించుకుంటే ప్రపంచంలోనే దేశాలు ఈ మాటలను ఈ పద్ధతిని అలవాటు చేసుకోవాలి. ప్రజాస్వామ్య దేశాలలో ప్రజాస్వామ్య విలువలను కచ్చితంగా పాటించాలి. హింస వాదం నిరంకుశం తీవ్రవాదం పగలు ప్రతీకారాలు వీటన్నింటికీ స్వస్తి పలకాలి. ప్రభుత్వం ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని బాధ్యత వహించకూడదు. ప్రపంచ దేశాల్లో చూసుకుంటే కజకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్ ఈ రెండు దేశాల్లో బహిరంగంగా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుండడం వ్యతిరేక ప్రజా విధి విధానాలను అమలు చేస్తుండడం ద్వారానే ఆ దేశాల్లో ఎప్పటికీ ప్రజాస్వామ్యం పరిడవదు గన్ కల్చర్ అక్కడ శాసనం చేస్తుంది అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఏది ఏమైనా ట్రంప్ పై జరిగిన గన్ కల్చర్ కి స్వాగతం చెప్పింది ఆ దేశ అధ్యక్షులే కావడం గమనార్హం. ఇప్పటికే ట్రంప్ మరొకసారి అధ్యక్షుడిగా ఎన్నిక లాంఛనమే అన్నట్టుగానే వైట్ హౌస్ లో ట్రంప్ తన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నాడు. కానీ ప్రపంచ దేశాల్లో ప్రజాస్వామ్యం మనుగడ కొనసాగించే దేశాలకు ఒక సవాలు విసిరే విధంగా అమెరికా ప్రభుత్వం గన్ కల్చర్కు శ్రీకారం చుట్టింది. అందుకే అక్కడి దేశ అధ్యక్షులను దాదాపు నలుగురిని పొట్టన పెట్టుకుంది ఆ దేశం...ఇక అతిపెద్ద ప్రజాస్వామ్యమైన మన భారతదేశంలో కూడా ప్రజాస్వామ్యం పరిణవిల్లుతుంది అని చెబుతున్న యువతను కులం మతం ప్రాంతం వైపు దారి మళ్లిస్తూ ఒక వర్గమే ఎక్కువగా అధికారంలో ఉండాలి ప్రభుత్వాన్ని చేపట్టాలి అని అనుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్టే.... ఇది ఇలాగే కొనసాగితే యువత ఈ దేశానికి గొడ్డలిపెట్టుగా మారే అవకాశం ఉంది.

---



## మా ఎమ్మెల్యేలను మేము కాపాడుకుంటాం

- ఎల్బీనగర్ ఎమ్మెల్యేను పరామర్శించిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- పోయిన ఎమ్మెల్యేల గురించి బాధ లేదు
- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి తొందరగా కోలుకోవాలి అని కోరుకున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

✍ జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రంలో అధికారానికి దూరమైన ప్రజల శ్రేయస్సును పరమావధిగా పెట్టుకుని బిఆర్ఎస్ పార్టీ ముందుకు నడుస్తూ అధికార పార్టీకి అనేక సవాలను విసురుతున్న సందర్భంగా మనం చూస్తున్నాం.. ఇదే తరుణంలో ఒకవైపు తమ ఎమ్మెల్యేలు బి ఆర్ఎస్ బీఫామ్ మీద గెలిచి కాంగ్రెస్లోకి వెళ్ళిపోతుండడం దానిపై స్పీకర్ కి అనర్హత వేటు వేయాలని చెప్పడం ఇదంతా మనం మీడియాలో వస్తున్న సందర్భం.. ఇలాంటి తరుణంలో ఒకవైపు ఎమ్మెల్యేలను కాపాడుకుంటూ ఇంకోవైపు తమ ఎమ్మెల్యేలకు ఆరోగ్య సమస్యలు వస్తే నేనున్నాను అనే భరోసాను కలిగిస్తున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు మానవత్వాన్ని చాటుకున్నారు... తమ ఎమ్మెల్యే హైదరాబాద్ ఏఐజి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని మందలించి ఆయన ఆరోగ్య విషయం తెలుసుకొని వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్... ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి భూక్య జంక్షన్ నాయక్ సుధీర్ రెడ్డి ఆయన సతీమణి శ్రీమతి కమల సుధీర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి ధైర్యం చెబుతూ తొందరగా కోలుకొని రావాలని పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న దేవి రెడ్డి సుధీర్ రెడ్డి సేవలను ఎప్పటికీ పార్టీ మరిచిపోలేదని భరోసను నింపారు..

---

## ఘనంగా మొహర్రం వేడుకలు



✍ జయభేరి, మేడ్చల్ :

కుల, మాతాలకతీతంగా మేడ్చల్ పట్టణంలో మోహర్రం పండుగను మేడ్చల్ పట్టణంలో ఇమాం ఈ ఖాసీం అశుర్ఖనా మేనేజింగ్ కమిటీ అధ్యక్షుడు ఖాజా ఖాలీలుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు 10 రోజుల పాటు జరుపుకునే మోహర్రం వేడుకల్లో చివరిరోజు భక్తులకు కమిటీ నిర్వగకులు అన్నదానం, శరబాత్ పానీయాలు అందజేశారు. పండుగ సందర్భంగా మసీద్ లలో ప్రత్యేకంగా అలంకరించిన పీర్లకు భక్తులు పూలు, దట్టీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు లాయక్ అల్లీ, రఫిక్, ఎండీ హుస్సేన్ ఖురేషీ, బద్రుద్దీన్, ఖాజా మొయినుద్దీన్, ఎంఏ ముఖ్తార్, మహమ్మద్ జమాల్, అబ్రార్ మరియు కో ఆప్షన్ సభ్యుడు మహబూబ్ అలీ,కౌన్సెలర్ కౌడే మహేష్,తదితరులు మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

---

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన అధికారులు



✍ జయభేరి, మేడ్చల్ :

అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీని పరిష్కరించాలని గత కొన్నిరోజుల క్రితం సోషల్ మీడియా ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్యపై గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధికారులు స్పందించినందుకు కాంగ్రెస్ నాయకుడు కుండ భానుచందర్ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. గుండ్లపోచంపల్లి పరిదిలోని అయోధ్య చౌరస్తాలో గత కొన్ని రోజులుగా డ్రైనేజీ మురుగునీరు రోడ్లపై పొంగిపొర్లుతు ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. దింతో సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా భానుచందర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు మున్సిపాలిటీ పరిధిలోని కలనిలలో బ్లీచింగ్, కెమిక్లాస్ స్ప్రే లాంటివి ముందుజాగ్రత్త తీసుకోవాలని కోరారు. అలాగే విధి కుక్కలపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు.

---

## బిజెపి ఆధ్వర్యంలో సూపరిండెంట్ కు వినతి పత్రం

✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య ఆధ్వర్యంలో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాములు నాయక్ వినతిపత్రం అందజేసినారు. ప్రస్తుత స్టాప్ ఎక్విప్ 100 పడకల ఆసుపత్రికి అవసరమైన స్టాప్ ఇంకు మెంట్ వివరాలు సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం రెగ్యులర్ కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న డాక్టర్లు నర్సు అటెండర్ ఇతర స్టాప్ వివరాలు ఎపిస్మెంట్స్ వివరాలు మాకు సమాచారం హక్కు చట్టం 2005 ప్రకారం మాకు ఇవ్వగలరు సమాచారం నిమిత్తం రూ 10 విలువగల కోర్టు ఫీజు టికెట్ గత పరుస్తున్నాము మాకు రసీదు ఇవ్వగలరు అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, ఎస్టీ మోర్చా రాష్ట్ర సెల్ మల్లేష్ నాయక్, బిజెపి జిల్లా కార్యదర్శి వస్కుల సుధాకర్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మ, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శంకర్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నారాయణదాసు చండీశ్వర్, మాజీ పట్టణ అధ్యక్షుడు గంప పని, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పులిజాల ఆదిత్య, పోలగొని గణేష్ కర్నాటి వజ్రకుమార్ ఉపాధ్యక్షులు ఇమడం రవి గంజి హరి అప్పం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

---

## భక్తుల దాహార్తిని తీరుస్తున్న లయన్స్ క్లబ్




- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు మంచినీటి ఏర్పాటు
- గాంధీ బజార్లో మంచినీటిని సౌకర్యాన్ని కల్పించిన లయన్స్ క్లబ్
- ప్రతి ఏకాదశి, శివరాత్రి, మహోత్సవాలలో అల్పాహారం మంచినీటి పంపిణీ
- మంచినీటి కేంద్రాన్ని ప్రారంభించిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ

✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ ఏకాదశి పర్వదినాన పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని గాంధీ బజారులో ఖిల్లా దుర్గాన్ని సందర్శించే భక్తుల కోసం మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భక్తుల దాహార్తిని తీర్చుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సముద్రాల ప్రభాకర్ ,జెర్పీ వనం బిక్షమయ్య, చీదెళ్ల వెంకటేశ్వర్లు, లయన్ డాక్టర్ పి జె శ్యామ్సన్ నీల బుచ్చయ్య, వనం శ్రీనివాసులు, కుంచకూరి లక్ష్మణ్ కర్నాటి పురుషోత్తం, నీల రవికుమార్, లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

---



## పుట్టినరోజు వేడుకలు

- బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండలో దీక్షిత్ నాయక్ పుట్టినరోజు వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని చిన్నారుని ఆశీర్వదించారు.



# రైతులకు రుణమాఫీ చేయడం చారిత్రాత్మక నిర్ణయం

- రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది - కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వంగ నర్సింహా రెడ్డి

**జయభేరి, జులై 17:**

రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుందనీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగ నరసింహారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని ప్రకటించి విధివిధానాలు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. రేషన్ కార్డు ప్రమాణాళిక తీసుకొని చేయడం గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలా చేయలేదన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. మళ్ళీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే రైతులకు రుణమాఫీ చేస్తున్నారని చెప్పారు. 8 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల వల్ల దేశంలోనే మంచి గుర్తింపు వచ్చిందన్నారు. కేసీఆర్ హయంలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేశారని ఆరోపించారు. త్వరలోనే యువతకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించినట్టు తెలిపారు. నిరుద్యోగులను కడుపులో పెట్టుకొని చూసుకుంటామన్న గత ప్రభుత్వం ఒకరికైనా ఉద్యోగం ఇచ్చిందా అని ప్రశ్నించారు. రాష్ట్రం కోసం అమరుల కుటుంబాల్లో ఒకరికైన ఉద్యోగం ఇచ్చారా, కనీసం ఎమ్మెల్యే, ఎంపీ పదవి ఇచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల కోసం పని చేయాలని సోనియా గాంధీ సూచించిన విధంగా ఇందిరమ్మ రాజ్యాన్ని ముందుకు తీసుకుపోతున్నారన్నారు. 6 గ్యారంటీల పథకం నిర్విఘ్నంగా అమలు అవుతుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి అపూర్వ స్పందన వస్తుందని ఆయన పేర్కొన్నారు.

# గత పాలకులు రైతులను పూర్తిగా విస్మరించారు

- ఈ నెల 18 నుంచి రైతులకు రుణమాఫీ
- రైతు రుణమాఫీ విషయం చారిత్రాత్మకమైన నిర్ణయం - కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్




**జయభేరి, జులై 17:**

రైతు రుణమాఫీ విషయంలో గత పాలకులు పూర్తిగా విఫలమయ్యారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ ఆరోపించారు, ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు మేలు చేసే విధంగా రుణమాఫీ ప్రకటించి ఒక చరిత్ర లిఖించారని పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీ ఈ నెల 18 నుంచి వర్తిస్తుందని, ఆ రోజు సాయంత్రం 4 గంటలకు మండల కేంద్రాల్లోనీ రైతు వేధికల వద్ద జరిగే కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరవుతారని తెలిపారు. రుణమాఫి కోసం 7 లక్షల రూపాయలను ఒకేసారి మాఫీ చేయడం హర్షణీయం అని ఆయన వెల్లడించారు.

# కుల మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ మొహరం

- రాఘవేందర్ గౌడ్



**జయభేరి, మేడ్చల్:**

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో మొహరం పండుగ సందర్భంగా బుధవారం నిర్వహించిన పీర్ల పండుగ వేడుకలలో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్ గౌడ్, మారుతి అసోసియేషన్ కమిటీ సభ్యులతో కలిసి దట్టి సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ హిందూ, ముస్లిం లు అందరూ కలిసి మత సామరస్యంతో జరుపుకునే పండుగ మొహరం అని అన్నారు.ఎప్పుడు అందరూ సోదర భావంతో కుల,మతాలకతీతంగా పండుగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు.అందరూ కలిసి మెలిసి మొహరం పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మారుతి అసోసియేషన్ అధ్యక్షులు సి.ఎచ్. అశోక్ గౌడ్,కోశాధికారి రాజు సాగర్, సభ్యులు అశోక్, షాదుల్లా లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నకాశి కళ కు వన్నె తెచ్చిన చేర్యాల్ స్క్రోల్ పెయింటింగ్

- చేర్యాల నకాషి కళ - కనుమరుగు అవుతున్న తెలంగాణ కళ

**జయభేరి, హైదరాబాద్ :**



తరతరాలుగా ఈ పటాలను వారసత్వంగా అందిపుచ్చుకునే కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. అదీ నకాశి చిత్రకళ విశిష్టతగా చెప్పవచ్చు. ఇలా ఒక్కసారి చేసి ఇచ్చిన పటాలు వందల ఏళ్లపాటు ఉండటం, 1942లో ఒకరిద్దరు కళాకారులు చేర్యాలకు వలస వచ్చి తమ కుటుంబసభ్యులకు నకాషి నేర్పించారు. ఆ విధంగా కొన్నేళ్ళ తరువాత నకాశి పటచిత్రాలు కాస్తా చేర్యాల పెయింటింగ్స్‌గా మారిపోయాయి. రామాయణ, మహాభారతాలను చిత్రీకరించి, ఫొటో ఫ్రేములు తయారు చేసి, దేశవ్యాప్తంగా జరిగే ఎగ్జిబిషన్స్‌లో పాల్గొంటున్నారు.అయినప్పటికీ 500 ఏళ్ల చరిత్ర ఉన్న కళకు రావాల్సి నంత ప్రచారం రాలేదు. ఇప్పుడిప్పుడే పరిస్థితి కాస్తంత మెరుగు పడుతోంది.

నకాశి కళలో సహజసిద్ధ రంగులకే పెద్దపీట. మొదట ఖాదీ కాన్వాస్‌ను పెయింటింగ్‌కోసం సిద్ధం చేసుకుంటారు. రంగురాళ్లను కొనుగోలు చేసి వాటిని నూరుకొని, తిరుమని చెట్లనుంచి తీసిన బంకను నూరి నీళ్లు కలిపి సిద్ధం చేసుకుంటారు. ఈ రెంటిని కొంచెంకొంచెంగా కలిపి రంగులద్దుతారు. ఒక్కో పెయింటింగ్ కొన్ని నెలలు కూడా పట్టవచ్చు. ఇక మాస్క్‌లు, విగ్రహాల తయారీ పెద్ద తతంగమే.నగరాల్లో పెరుగుతున్న ఇప్పటి తరానికి గ్రామీణ వాతావరణం గురించి తెలుసుకోవాలన్న తపన, తమ మూలాల గురించి అన్వేషణ ప్రారంభమైంది. అందుకే కులవృత్తులు, వ్యవసాయం, గ్రామీణ వాతావరణం, గంగిరెద్దులు, హరిదాసులు, బతుకమ్మ, బోనాలు, ముగ్గులు వంటి చిత్రపటాలకు డిమాండ్ ఎక్కువ ఉంటోంది. ఆయా సంస్థల ఆవరణలలో హ్యాంగ్ చేయడానికి, హోటల్స్ లో ఇంటీరియర్ డిజైనింగ్ కోసం కూడా ఈ పెయింటింగ్‌స్‌ను వాడుతున్నారు. ఆధునికత మోజులోపడి పురాతన కళారూపాలను మర్చిపోతున్న



వ్యాసకర్త: ఆలేటి రమేష్
99487 98982

తరుణంలో ఏదోవిధంగా వాటికి జీవం పోస్తున్న వారికి యావత్ తెలంగాణ సమాజం రుణపడి ఉంటుంది. అలాంటి వారి చరిత్రలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

తెలంగాణలో ని సబ్బండ వర్ణాల,కులాల చరిత్రను నెక్స్ట్ జనరేషన్ కి అందించేందుకు నకాషి చిత్రాలు, బొమ్మలు చూపిస్తూ కథలు చెప్పేవారు.. ఆ కథకుల కోసం నకాషి కళాకారులు వారు అడిగిన విధంగా బొమ్మలు తయారు చెసిచ్చేవారు... ఊర్లు తిరుగుతు వారి వారి కులాల చరిత్రను.. ఆ కులాల్లో వీరులను,రాజులను నకాషికాళాకారుల బొమ్మల్లో చూపించెటోల్లు టివిలు, విడియోలు లేని కాలంలో కండ్లకు కట్టినట్టు చరిత్రను చెప్పేందుకు నకాషి బొమ్మలు, చిత్రాలు ఉపయోగపడేవి... దాదాపు 20 నుంచి 50 మీటర్ల హ్యాండ్లూమ్ బట్టను కాన్వాసుగా మార్చి కథకులు చెప్పాలనుకున్న ఇతివృత్తాన్ని వారు దగ్గరుండి చెపితే నకాషి కళాకారులు పెయింటింగ్స్‌గా వేసేవారు. దీనికి కొన్ని నెలల సమయం పట్టేది. కాటమరాజు, పెద్దిరాజు లాంటి కథలు చెప్పడానికి బొమ్మలను కూడా తయారు చేసేవారు. ఇప్పటికి గొల్ల కురుమల చరిత్ర చెప్పె మందిచ్చ కులానికి చెందిన వారు నకాషి కళాకారుల వద్ద బొమ్మలు చెయించుకుంటున్నారు. ఒక్క కథ చెప్పాలంటే కథకుడికి 52 బొమ్మలు అవసరం ఉంటుంది..ఆ బొమ్మలు నకాషికళాకారులు చెసి ఇస్తారు... గొల్లకుర్మ పురాణం,గౌడ పురాణం,పద్మశాలిల మార్కండయ పురాణం ఇట్లా దాదాపు 10 కులాల పురాణాలను కథలా చెప్పడానికి నకాషిలు తయారు చెసిన పెయింటింగ్స్ ని, బొమ్మలనివాడేవారు. కాని ఇప్పుడు నకాషి కళాకారుల దగ్గర కులాల చరిత్ర స్థానంలో రామాయణ, మహాబారతాలు కనిపిస్తున్నయి.

జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కుడా మన చేర్యాల పేరును నిలబెడుతూ వందల సంవత్సరాలుగా అరుదైన నకాషి చిత్రకళను కాపాడుతూ వారి కుటుంబాలకే కాకుండా మన చేర్యాల కు కుడా ప్రత్యేక గుర్తింపు తేవటం దానికి చేర్యాల్ పెయింటింగ్స్ గా పేరు రావటం నిజంగా మనకు గర్వకారణం ప్రభుత్వ పోటీ పరీక్షల పుస్తకాలలో తెలంగాణా సంస్కృతి లో భాగంగా 'చేర్యాల పెయింటింగ్స్'అంశం లేని పుస్తకమే లేదంటే ఈ చిత్ర కళకు ఎంతటి ప్రాధాన్యత ఉందో అర్థం చేసోకోవచ్చు మన వాళ్ళు భవిష్యత్తులో ఇంకా ఎన్నో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పురస్కారాలు అందుకోవాలని ఆశిద్దాం.

# తుంకుంట మున్సిపల్ పరిధిలో వన మహోత్సవం

- పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ మొక్కలు నాటాలని పిలుపు

**జయభేరి, జులై 17:**




పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని తుంకుంట మున్సిపల్ కమిషనర్ ఆర్. వెంకట గోపాల్, మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్ రావులు తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా తుంకుంట మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు పోతాయిపల్లి లోని ప్రభుత్వ పార్కులో మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా తుంకుంట మున్సిపల్ పరిధిలో 15 వ వార్డులో మొక్కలు నాటినట్లు వెల్లడించారు. అదేవిధంగా ప్రతీ ఇంటికి మొక్కలు పంపిణీ చేసినట్లు వారు వివరించారు. ప్రతీ ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ కు పాటు పడాలనీ సూచించారు. నేటి నుంచి ప్రతీ రోజు మున్సిపల్ పరిధిలోని 16 వార్డులలో వన మహోత్సవం కార్యక్రమం చేపడతామని, ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనీ మొక్కలు నాటాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ తీగుళ్ల హరిబాబు, 11 వ వార్డు కౌన్సిలర్ నర్సింగరావు గౌడ్, కో ఆప్షన్ సభ్యులు మిర్జా షఫీ, ఉల్లా భేగ్, మున్సిపల్ మేనేజర్ శ్రవణ్ కుమార్. బిల్ కలెక్టర్లు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై చెలరేగిన మంటలు



- అద్రాస్ పల్లి గ్రామంలో ఘటన,ప్రమాదంలో వంట సామాగ్రి దగ్ధం

**జయభేరి, జులై 17:**

ప్రమాదవశాత్తూ గ్యాస్ లీకై మంటలు చెలరేగిన సంఘటన మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం అద్రాస్ పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నారని కుమార్ ఇంట్లో తమ కూతురు తెల్లవారు జామున టీ పెట్టడానికని వెళ్లి గ్యాస్ వెలగించగా ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో బాలికకు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం స్థానికుల సహాయంతో మంటలను అదుపు లోకి తీసుకువచ్చారు. సకాలంలో స్పందించడం వల్ల పెను ప్రమాదం తప్పింది. కాగా ఈ ఘటనలో వంట సామాగ్రి దగ్ధం అయింది.

# రైతు వేదికలో రుణమాఫి సంబరాలు

- మూడు చింతలపల్లి మండల వ్యవసాయ అధికారి కృష్ణవేణి



**జయభేరి, జులై 17:**


ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారని మూడు చింతలపల్లి మండల వ్యవసాయ అధికారి కృష్ణవేణి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో నేరుగా పాల్గొంటారని వారు వెల్లడించారు. రైతు వేధిక ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించ వచ్చునని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

# అక్రమ బియ్యం దందా

- చాప కింద నీరులా విస్తరిస్తోన్న వైనం.. చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు

**జయభేరి, జులై 17:**

గ్రామాల్లో బియ్యం మాఫియా చాపకింద నీరులా విస్తరిస్తోంది. బ్రాండ్ పేరు చెప్పుకొని ఇష్టారాజ్యంగా బియ్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మేడ్చల్ జిల్లా తుంకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయాంజాల్ లోని జీన్ 3 పుడ్ లో బియ్యం మాఫియా జోరుగా సాగుతుంది. పైన బ్రాండ్ ఒకటి చెపుతూ లోపల మరొక బియ్యం నింపేసి విక్రయిస్తూ డబ్బులు దండుకుంటున్నారు. అయితే ప్రస్తుత మార్కెట్ లో ఒక్కో బ్రాండ్ కు ఒక్కో ధర పలుకుతుండడంతో ఇదే అదనుగా భావించి కొందరు వ్యాపారులు బ్రాండ్ ల పేర్లను వాడుకుంటూ వాటిని విక్రయిస్తూ ఇష్టారీతిన సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో ఏవి కల్తీయో ఏవి అసలు బియ్యమో తెలియక అమాయక ప్రజలు మోసపోతున్నారు. ఈ అక్రమ బియ్యం దందా మరింత విస్తరించక ముందే అధికారులు మేల్కొని ఈ దందాకు చెక్ పెట్టాలని పలువురు కోరుతున్నారు.








# తెలివైన పెట్టుబడి!



సినీతారల తళుకులు కెరీర్ పీక్‌లో ఉన్నంత కాలమే! అందుకే తమకంటూ గుర్తింపు సంపాదించుకున్నాక వారి సంపాదనలో కొంత మొత్తాన్ని పెట్టుబడిగా మార్చుకుని భవిష్యత్తుని భద్రంగా మలుచుకునే ప్రయత్నం చేస్తారు. అయితే, ఎంత పెట్టుబడి పెడుతున్నామనే దానికంటే ఎక్కడ ఇన్వెస్ట్ చేస్తున్నామన్నదే ముఖ్యం. 'భూమిపై పెట్టుబడి ఎప్పటికైనా లాభదాయకమే' అనేది చాలామంది ఆర్థిక నిపుణులు ఇచ్చే సలహా. అదే బాటలో పయనిస్తున్నారు సినీతారలు. బాలీవుడ్, టాలీవుడ్ తేడాలేకుండా చాలామంది నటీనటులు భూములు కొనుగోలు చేస్తూ స్థిరాస్తులను పెంచుకుంటున్నారు. తాజాగా బాలీవుడ్ భామ కృతీ సనన్ కూడా ఈ జాబితాలో చేరిపోయింది. సౌత్ ముంబయిలోనే ఖరీదైన ప్రాంతంగా పేరొందిన ఆలీబాగ్ టౌన్‌లో 2,000 స్క్వేర్ ఫీట్ ప్లాట్ కొనుగోలు చేసింది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. 'అందమైన డెవలప్‌మెంట్ అయిన సోల్ దే ఆలీబాగ్‌లోని ద హౌజ్ ఆఫ్ అభినందన్ లోధాలో నేను కూడా ఒక గర్వమైన, సంతోషకరమైన ల్యాండ్ ఓనర్ అయ్యాను. భూమి కొనడం అనేది చాలా పెద్ద నిర్ణయం. నేను గత కొన్నాళ్లుగా ఆలీబాగ్‌లో ల్యాండ్ కొనాలని ఆలోచిస్తూ ఉన్నాను. ఇన్నాళ్లకు నా కల నెరవేరింది' అంటూ చెప్పుకొచ్చింది ఈ అందాల భామ. ఇటీవల బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ సైతం ఇదే టౌన్‌లో 10,000 చదరపు అడుగుల ప్లాట్ కొనుగోలు చేయడం విశేషం.

## ఆర్.నారాయణమూర్తికి స్వల్ప అస్వస్థత



పీపుల్‌స్టార్, అభ్యుదయ చిత్రాల రూపకర్త, దర్శక నిర్మాత ఆర్.నారాయణమూర్తి బుధవారం స్వల్ప అస్వస్థతకు లోనయ్యారు. ఆయన హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకుంటున్నారు. నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప ఆధ్వర్యంలో వైద్యులు ఆయన్ని పర్యవేక్షిస్తున్నారు. ఆయన క్రమంగా కోలుకుంటున్నారని వైద్యులు తెలిపారు. అనువజ్ఞులైన డాక్టర్ల బృందంతో ఆర్. నారాయణమూర్తికి మెరుగైన చికిత్స అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నిమ్స్ డైరెక్టర్‌ను ఆదేశించారు. తన ఆరోగ్యం గురించి అభిమానులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దేవుడి దయవల్ల బాగానే కోలుకుంటున్నానని, త్వరలో అన్ని విషయాలను వెల్లడిస్తానని ఆర్.నారాయణమూర్తి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.


## హైదరాబాద్ నా సెకండ్ హోమ్

ఇటీవలే తన చిరకాల మిత్రుడు, గ్యాలరిస్ట్ నికోలస్ సచ్‌దేవ్‌ను పెళ్లాడింది కథానాయిక వరలక్ష్మి శరత్‌కుమార్. థా
య్‌లాండ్‌లో వీరి పెళ్లి జరిగింది. వివాహానంతరం తొలిసారి తన భర్తతో కలిసి హైదరాబాద్‌కు విచ్చేసింది వరలక్ష్మి
శరత్‌కుమార్. ఈ సందర్భంగా కొత్త దంపతులు మీడియాతో ముచ్చటించారు. వరలక్ష్మి శరత్‌కుమార్ మాట్లాడుతూ
'నా సినీ ప్రయాణంలో తెలుగు ప్రేక్షకులు చూపించిన ఆదరణ మరువలేనిది. హైదరాబాద్ నాకు సెకండ్‌హోమ్. నా
భర్తతో కలిసి ఫస్ట్‌టైమ్ హైదరాబాద్‌కు రావడం చాలా ఆనందంగా ఉంది. మీ ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని
మంచి చిత్రాలు చేస్తాను. మీ ఆదరణ కలకాలం ఉండాలని కోరుకుంటున్నా' అని చెప్పింది. తన భార్య గ్రేట్ హ్యూమన్
బీయింగ్ అని, ఆమెను పెళ్లాడటం తన అదృష్టమని నికోలస్ సచ్‌దేవ్ అన్నారు.



## మనసుల్ని మాయచేసే బొమ్మలాట

'చిన్నప్పుడు అందరం బొమ్మలాట ఆడే ఉంటాం. పిల్లలందరం కలిసి ఏదో వంట వండినట్టుగా, వడ్డిస్తున్నట్టుగా, తింటున్నట్టుగా నటించే ఉంటాం. 'ఇదిగో నీకోసం వండాను తిను..' అంటే మనం ఏమీ లేకపోయినా తిన్నట్టు నటిస్తాం. 'కల్కి 2898ఏడీ' సినిమా అలాంటిదే. ప్రేక్షకుల్ని అలా మాయ చేస్తుంది. అందర్నీ ఆ మాయలో పడేసినవాడే నాగ్‌అశ్విన్.. ఒకప్పుడు సింగీతం శ్రీనివాసరావు ఇలాగే ఉండేవారు.' అన్నారు మహానటుడు కమల్‌హాసన్. 'కల్కి 2898ఏడీ'లో ఆయన యాస్కిన్‌గా అతి క్రూరమైన పాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఈ సినిమా వెయ్యికోట్లకు పైగా వసూళ్లను రాబట్టి, విజయవంతంగా ప్రదర్శితమవుతున్న సందర్భంగా ఈ సినిమా బృందం తమ అనుభవాలు పంచుకుంటున్నది. ఈ సందర్భంగా కమల్‌హాసన్ మాట్లాడారు. 'ఈ సినిమాకొస్తున్న ఆదరణ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి సక్సెస్‌లు ప్రభాస్‌కు రొటీన్‌గా మారాయి. అతను నటించిన చాలా చిత్రాలు వెయ్యికోట్ల క్లబ్‌లో చేరాయి. నాకు మాత్రం ఈ సినిమా చాలా ప్రత్యేకం. ఇప్పటికే థియేటర్లో నాలుగుసార్లు చూశా. యాస్కిన్ పాత్ర కోసం ఆ గెటప్ చూసి, ముందు ఇబ్బందిగా అనిపించినా, తర్వాత ఉత్సాహం పెరిగింది. ఈ ఒక్కపాత్ర మేకప్‌కోసం లాస్ ఎంజిల్స్ వెళ్లాం. పార్ట్ 2లో యాస్కిన్ పాత్ర ఇంకా ఎక్కువ ఉంటుంది' అన్నారు కమల్‌హాసన్.



## ఆగస్ట్‌లో వస్తున్న 'బడ్డీ'

అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న చిత్రం 'బడ్డీ'. శామ్‌ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. అడ్వెంచరస్ యాక్షన్ డ్రామాగా సరికొత్త కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఆగస్ట్ 2న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. టెడ్డీబేర్ నేపథ్యంలో సాగే ఈ కథ ఆద్యంతం ఉత్కంఠను పంచుతుందని, చక్కటి ఎమోషన్స్‌తో ఆకట్టుకుంటుందని చిత్రబృందం పేర్కొంది. హిప్‌హాప్ తమిళ అందించిన పాటలకు మంచి స్పందన లభిస్తున్నదని దర్శకుడు తెలిపారు. గాయత్రి భరద్వాజ్, అజ్మల్ అమీర్, ప్రిషా రాజేశ్‌సింగ్, ముఖేష్‌కుమార్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: కృష్ణన్ వసంత్, సంగీతం: హిప్‌హాప్ తమిళ, రచనదర్శకత్వం: శామ్ ఆంటోన్.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com